విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 30,అక్టోబర్ 2023

ప్రజలకు తప్పని మంచినీటి కష్టాలు

- ▶▶రిజర్వాయర్ కు చేరని తుంగభద్ర ప్రాజెక్టు నీరు
- ▶▶మంచినీటి సమస్యపై ఏమాత్రం పట్టించుకోని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు
- ▶▶వేసవిలో మంచి నీటి సంక్షోభం తప్పదా

విశాలాంధ్ర – చిప్పగిరి : రిజర్వాయర్ సామర్థ్యాన్ని బట్టి తాగు నీటిని నింపాల్సిన ఆర్డబ్ల్యూఎస్ అధికారుల అలసత్వం వల్ల అడగంటిపోయిన ఖాజీపురం రిజర్వాయర్ తుంగభద్ర జలాశయం నుండి హెచ్ ఎల్ సి కెనాల్ ద్వారా కాజీ పురం రిజర్వాయర్ కు నీటిని తరలించి రిజర్వాయర్ నుండి మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామంతో పాటు మండల పరిధిలోని కుందన గుర్తి, దౌల్తాపురం, ఏరూరు,బంటన హాల్,కాజీ పురం గ్రామాలకు మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుంది. ఈ గ్రామాలకు మంచినీటి కోసం గ్రామాలలో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల కాజీ పురం రిజర్వాయర్ పైనే ఆధార పడాల్సి ఉంది. గ్రామాలలో మంచినీటి కష్టాలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకొని మంచినీటిని సరఫరా చేస్తామని ప్రజా ప్రతినిధులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఉత్త మాటలు చెప్పారు తప్ప దానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ మంచినీటి సమస్యపై ఏమాత్రం పట్టించుకోకుండా వారి వారి సొంత పనులలో నిమగ్నమై మంచినీటి సమస్య పరిష్కారానికి అన్ని వనరులు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల కృత్రిమ మంచినీటి సమస్య సృష్టిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే పది రోజులకు ఒకసారి గ్రామాలలో మంచినీటిని సరఫరా చేస్తున్నారని ఎండాకాలంలో గ్రామాలలో మంచి నీటి కష్టాలు ఏమాత్రం ఉంటాయోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుంగభద్ర జలాశయం నుండి హెచ్ ఎల్ సి కెనాల్ ద్వారా సరఫరా అవుతున్న నీటిని కాలవకు ఎగువ నున్న రైతులు అక్రమంగా డీజిల్ మోటార్లతో పైపులు ద్వారా కిలోమీటర్ల పొడవున నీటిని తరలిస్తుంటే అటు ఇరిగేషన్ అధికారులు ఇటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప కాజీ పురం రిజర్వాయర్ ను నీటితో నింపాలన్న ఆలోచన ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు పట్టడం లేదని, నవంబర్ 10 న హెచ్ ఎల్ సి కెనాల్ కు నీటిని నిలుపువేస్తామని తుంగభద్ర జలాశయ అధికారులు తెలిపినప్పటికీ సంబంధిత అధికారుల్లో చలనం లేదని, ఇలా అయితే మంచినీటి సమస్య తీరేది ఎలా అంటూ ఆయా గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాల్వకు ఎగవనున్న రైతులు అక్రమ డీజిల్ మోటర్లు అమర్చుకున్నారంటూ చెబుతున్నారు తప్ప వాటిని రికట్టడంలో ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని,వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పది రోజుల్లో నైనా కాజీ పురం రిజర్వాయర్ కు నీటిని తరలించి మంచి నీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై ఉందన్నారు.

మంచినీటి కోసం పదరాన్ని కష్టాలు పడుతున్నాం : చిప్పగిరి రాణమ్మ

తాగు నీటి కోసం పడడానికి కష్టాలు పడుతూ కుళాయిలకు నీరు ఎప్పుడు వస్తాయా అంటూ కళ్ళకు కాయలు కాచేలా ఎదురు చూస్తూ కుళాయిలు దగ్గర వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని, పది రోజులకు ఒకసారి మంచి నీటిని సరఫరా చేస్తే సమస్య ఎలా పరిష్కారమవుతుందని అధికారుల నిర్లక్ష్యం వల్లే కృత్రిమ నీటి సమస్యను సృష్టిస్తున్నారని వాళ్లకు ప్రజాప్రతినిధులు వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు.

8న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు

విశాలాంధ్ర – నంద్యాల : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ ఆపాలని, కడప స్టీల్ ప్లాంట్ ప్రారంభించాలని కోరుతూ నంద్యాలలో వామపక్ష విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం ఎఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె. రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలోఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఎఐఎస్ఏ, డివైఎఫ్ఐ, ఎఐఎఫ్ బి, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య,ఆర్ఎస్యు, జివిఎస్ ఇతర విద్యార్థి, యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ ఆపాలని, కడప స్టీల్ ప్లాంట్ ను తక్షణమే ప్రారంభించాలని నవంబర్ 8న జరగబోయే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు జిల్లెల్ల శ్రీరాములు,సిపిఎం పట్టణ కార్యదర్శి గౌస్, ఎఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసి జిల్లా నాయకులు శంకర్, పిడిఎస్యు నాయకులు రఫీ,వామపక్ష విద్యార్థి,యువజన,ప్రజాసంఘాల నాయకులు,రాయలసీమ సంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని బంద్‌కు మద్దతు ప్రకటించారు.

విద్యార్థి అదృశ్యం

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : మండలంలోని బందర్లపల్లి గ్రామానికి చెందిన గోగుల ప్రవీణ్ అనే విద్యార్థి అదృశ్యమైనట్లు ఎస్సై రమేష్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు గ్రామానికి చెందిన రామచంద్ర కుమారుడు ప్రవీణ్ ఈనెల 28వ తేదీన రాయల్టీ చెక్పోస్ట్ సమీపంలోని జడ్పీ హైస్కూల్ కి వెళ్లి సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి బయలుదేరి తర్వాత కనపడలేదు. ప్రవీణ్ జడ్పీ ఉన్నత పాఠశాల యందు ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలు, బంధువుల వద్దా వెతికిన ఆచూకీ కనపడలేదన్నారు. ప్రవీణ్ ఆచూకీ కనపడిన వెంటనే కొలిమిగుండ్ల ఎస్ఐ, కోవెలకుంట్ల సిఐ కి సమాచారం అందించాలన్నారు.

అన్న ప్రసాద పథకానికి విరాళం

విశాలాంధ్ర – శ్రీశైలం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలో దేవస్థానం వారు నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద పథకానికి పల్నాటికి చెందిన సుధాకర్ రెడ్డి ఒక లక్ష 116 రూపాయలు విరాళంగా అందించాడు. ఈ విరాళాన్ని పర్యవేక్షకులు నాగరాజు అందుకుని విరాళానికి సంబంధించిన రసీదుతోపాటు స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాలుఇచ్చి దాతను ప్రోత్సహించారు.

మురికి నీటి శుద్ధి కేంద్రంకు స్థల పరిశీలన

విశాలాంధ్ర – డోన్ రూరల్ : మురికి నీటి శుద్ధి కేంద్రం కొరకు నంద్యాల జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆర్డీఓ వెంకటరెడ్డి తో కలిసి ఆదివారం స్థల పరిశీలన చేశారు. సర్వే నంబర్ 340-బి లో గల భూమిని తనిఖీ చేసి గ్రామ రికార్డులు పరిశీలించారు. స్థలం యొక్క వివరాలను తహశీల్దారు విద్యాసాగర్, మండల సర్వేయర్ జగదీష్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే కర్నూలు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం కూడ తనిఖీ నిర్వహించారు. ఈ పరిశీలన లో ప్యాపిలి తాసిల్దార్ చంద్రశేఖర వర్మ,మున్సిపల్ ఏఇ సురేష్, వీఆర్వోలు రాజు, సునీల్, రామకృష్ణారెడ్డి, యూనిస్, గ్రామ సర్వే యర్ ఫక్రుద్దీన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర– కోవెలకుంట్ల : కోయిలకుంట్ల టౌన్ పార్టీ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న బీసీ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ జన సంక్షేమ సంఘం అధ్యక్షులు కే.బాలాజీ సింగ్ మాట్లాడుతూ కావలి వద్ద విధి నిర్వహణలో భాగంగా డ్రైవర్ రాంసింగ్ గారు బస్సు కు అడ్డుగా ఉన్న వాహనాన్ని తొలగించమని హారన్ కొట్టినందుకు బొందిలి, బీసీ కులస్తుడైన రామ్ సింగ్ గారిని గుంపుగా మీద పడి విచక్షణారహితంగా పిడుగుద్దులు గుద్ది చంపాలని ఉద్దేశంతో చిత్రహింసలకు గురిచేసి హింసించడం అమానుష్యమని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఇటువంటి సంఘటన మళ్లీ మళ్లీ జరగకుండా చర్యలు తీసుకొని డ్రైవర్ రామ్ సింగ్ సహాయ డ్రైవర్ కు ప్రాణహాని కలవకుండా ఆర్టీసీ డ్రైవర్లకు అందరికీ తగిన రక్షణ కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని జన సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ గౌరవాధ్యక్షులు పుల్లయ్య గారు లాయర్ నాగ శేషుదుహిళా అధ్యక్షురాలు బాయ్ మహిళా జాతీయ మహిళా అధ్యక్షురాలు పండరీ బాయి కార్యదర్శి శ్రీమతి చాందిని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జర జరిగింది.

రెండు గ్రామాలకు త్రాగునీటి సదుపాయం

విశాలాంధ్ర – రుద్రవరం : మండల పరిధి లోని ఆలమూరు, మందలూరు గ్రామాలకు జల్ జీవన్ మిషన్ కింద త్రాగునీటి సదుపాయం కల్పిస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ప్రమోద్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలమూరు గ్రామానికి రూ 71.40 లక్షలు, మందలూరు గ్రామానికి రూ 69.90 లక్షల నిధులతో 60000 లీటర్ల సామర్థ్యం గల రక్షిత మంచి నీటి సరఫరా ట్యాంకు,అదనపు బోర్లు,మోటార్స్,పైపులు,ప్రతి ఇంటికి కొళాయిలు ఈ నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నిధులు రాష్ట్ర జల వనరుల సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి,సహాయ సహకారాలతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. టెండర్ పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు మొదలుపెట్టడం జరుగుతుందన్నారు.

అగ్ని ప్రమాదం జరిగిన కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలో 28.10.23 అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది ఈ అగ్ని ప్రమాదంలో లో ఒక ఇల్లు, రెండు బర్రెలు, దూడలు,గడ్డివాములు పూర్తిగా కాలిపోవడంతో సంబంధించిన రైతు విజయ భాస్కర్ రెడ్డి సుమారుగా లక్షలు రూపాయలు నష్టం జరిగింది. ఆ గ్రామ నాయకులు ద్వారా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చలించిపోయి ఆ కుటుంబంనకు 20,000/-ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా ఏదైనా సాయం అందిస్తామని ఆ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కుందూరు నాగేశ్వర్ రెడ్డి,సింగారెడ్డి లక్ష్మిరెడ్డి,సుధాకర్ ,మధుసూదన్ రెడ్డి ,సందీప్ రెడ్డి మరియు కార్యకర్తలు కార్యకర్తలు అగ్ని ప్రమాద కుటుంబ బాధితులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ కు అన్ని విధాల సహాయమందిస్తాం

విశాలాంధ్ర – డోన్ రూరల్ : పెన్షనర్స్ కు అన్ని విధాలు సహాయ సహకారాలు అందజేస్తామని రాష్ట్ర పెన్షనర్స్ కార్యదర్శి భాను సింగ్ అన్నారు. స్థానిక పెన్షన్ భవన్లో భాను సింగ్ మాట్లాడుతూ నవంబర్ 20వ తేదీ లోపల ఇన్ కమ్ టాక్స్ పత్రాలను ట్రెజరీ లో సమర్పించాలని తెలిపారు. అలాగే ఈ మధ్యకాలంలో స్వర్గస్తురాలైన లక్ష్మమ్మ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుమారుడు రామాంజనేయులు పెన్షనర్స్ కార్యాలయ అభివృద్ధికి ఐదువేల రూపాయలను విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, లోకనాథరెడ్డి, దాసప్ప, గా లయ్య, రామదాసు రెడ్డి, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, చెన్నకేశవులు, రమాదేవి పాల్గొన్నారు.

పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందుతుంది

ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్

విశాలాంధ్ర – నంద్యాల : పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందని, పుస్తకాలు చదవడం మంచి అలవాటని ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్ పేర్కొన్నారు. నంద్యాల శ్రీనివాస నగర్ లోని శ్రీనిధి టిఫిన్ సెంటర్ వద్ద ఉన్న విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని శ్యాంసుందర్ లాల్ తో పాటు కౌన్సిలర్లు తబ్రెజ్, సమద్ లు సందర్శించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ లాల్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బస్సులో పుస్తకాలను ఏర్పాటు చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పుస్తకాలయంలో పలు నవలలు,పాజిటివ్ థింకింగ్, పెద్దబాలశిక్ష తదితర పుస్తకాలు అందుబాటులో ఉండడం పాఠకప్రియులకు శుభ పరిణామమని కొనియాడారు. కౌన్సిలర్లు తబ్రెజ్,సమద్‌లు మాట్లాడుతూ మొబైల్ వాహనం ద్వారా పుస్తకాలను అందుబాటులో ఉంచడం, అలాగే కళాశాల, పాఠశాల విద్యార్థులకు కూడా పలు పుస్తకాలతో పాటు సామాజిక అవగాహన కలిగించే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, నంద్యాల పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్వాహకులు సి. ప్రవీణ్ మాట్లాడుతూ పుస్తకాలయంలో పిల్లలకు కథల పుస్తకాలు, స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు, యండమూరి వీరేంద్రనాథ్ నవలలు, సైకాలజీ పుస్తకాలు, రామాయణం, భాగవతం, భారతం, భగవద్గీత వంటి ఇతిహాసాలు, పురాణాలు, మహాప్రస్థానం, శ్రీ శ్రీ రచనలు, ఇంగ్లీష్ లిటరేచర్ పుస్తకాలు, ఆయుర్వేద గ్రంథాలు అన్ని వర్గాల వారికి ఉపయోగపడే పుస్తకాలు ఇందులో కలవని, కావున పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరో 3 రోజుల పాటు నంద్యాలలో ఈ సంచార పుస్తకాలయం ఉంటుందని, పాఠకులు తప్పక ఆదరించాలని కోరారు.

పాస్ బుక్ పై జగన్ ఫోటో ముద్రించి అధికారం ఎవరిచ్చారు

విశాలాంధ్ర – బనగానపల్లె : మా సొంత భూములు, పట్టా భూముల పాస్ బుక్కు పై జగన్ ఫోటో వేసి ముద్రించే అధికారం ఎవరిచ్చారు అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ప్రశ్నించారు. పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అవగా సదస్సు మరియు నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, నియోజవర్గ పరిశీలకుడు బాజీ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రీసర్వే పేరుతో రైతుల భూముల విస్తీర్ణం తగ్గిస్తూ తప్పులు తడక నమోదు చేయడంతో దిక్కుతోచని పరిస్థితిలో అన్నదాతలు ఉన్నారని పేర్కొన్నారు. మన పిత్రు సంపాదిత భూముల పాసుబుక్ పై జగన్ ఫోటో ముద్రించడం ఇన్ని సంవత్సరాలు కాలంలో ఏ ముఖ్యమంత్రి అయిన పాసు బుక్కులపై తమ ఫోటోలు ముద్రించారాని ప్రశ్నించారు. టిడిపి హయాంలో దద్దనాల ఎత్తిపోతల 16 కోట్లతో నిర్మిస్తే ఈ స్కీం ద్వారా దద్దనాల చెరువుకు నీరు మళ్లిస్తే తమకు ఎక్కడ పేరు వస్తుందో అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిరు మళ్లించకపోవడంతో పశ్చిమ ప్రాంతం ఎడారిగా మారిందని ఈ సంవత్సరం తక్కువ వర్షపాతం నమోదు అయినందువల్ల నియోజవర్గాన్ని కరువు ప్రాంతం గా గుర్తించాలన్నారు. మనకు దక్కాల్సిన నీరు పులివెందులకు తరలిస్తే వైసీపీ ఎమ్మెల్యేలు చేతకానితనం వల్ల సాగు తగునీరుకు ఇబ్బంది పడవలసింది వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పివీ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అంబాల రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరు సీనయ్య, నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర – నందికొట్కూరు : విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి జూనియర్ కాలేజీలో విద్య అభ్యసించి న 2006-2008 బ్యాచ్ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆదివారం స్థానిక నంది జూనియర్ కాలేజీలో పూర్వపు విద్యార్థులు గెట్-టుగెదర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ రమేష్ బాబు, ప్రిన్సిపాల్ రంగయ్య, లెక్చరర్లు సురేష్, శంకర్రావు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, దివాకర్ శర్మ, హాజరయ్యారు. సుమారు 15 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంత ఒకే చోట చేరి ఆత్మీయంగా పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కనపెట్టి వినోద కార్యక్రమాలలో పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఆత్మీయ కలయిక కు కృషిచేసిన రామ తులసి, సర్పంచ్ నవీన్, రాధా, స్వాతి, ధర్వేశ రెడ్డి, అనిల్, మల్లికార్జున,రాజశేఖర్,హరినాథ్,రేణుక,వాసవి, తదితరులు పాల్గొన్నారు.

జనరంజక పాలన జగనన్నకే సాధ్యం

విశాలాంధ్ర – చాగలమర్రి : రాష్ట్రంలో జనరంజక పాలన కేవలం జగనన్నకే సాధ్యమవుతుందని శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు ఆదివారం కదిరిపురం,కేపీ తాండా,మూడురాళ్లపల్లె గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచు లక్ష్మీదేవి, లక్ష్మిబాయి, ఎంపీపీ వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపీటీసీ రాజేశ్వరి,వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుదర్శన్ రెడ్డి, ఎద్దుల లక్ష్మిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జమాల్, అశోక్,నరసింహులు, మార్తయ్య, ప్రసాద్,రాజేష్,రామ్లా నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొదుపు మహిళలకు అవగాహన

విశాలాంధ్ర – రుద్రవరం : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో పొదుపు మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెలుగు ఏపిఎం కల్పలత తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ ఎన్ఐ ఆర్ డి,టీం నుంచి డాక్టర్ రమేష్, రీసెర్చ్ అసోసియేట్, ఫీల్డ్ ఇన్వెస్ట్ గ్రేటర్ అనిల్ పొదుపు మహిళలతో జీవనోపాదులు, పొదుపు లావాదేవీలు,బ్యాంకు లింకేజీ, సంఘ సభ్యుల నుంచి సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పొదుపు మహిళలు తీసుకున్న రికవరీ ఎంచుకున్న ప్రత్యామ్నాయ మార్గాలపై అవగాహన కల్పించారు. రుణాలు ఎంత తీసుకున్నారు వాటి వల్ల ఎంచుకున్న ఉపాధి మార్గాలు, రికవరీ పరిస్థితి, ఇందులో ఏమైనా సమస్యలు ఉన్నాయా, బ్యాంకు నుంచి వడ్డీ రుణాలు ఇస్తున్నారా ప్రతి సభ్యురాలు నుంచి సమగ్ర సమాచారాన్ని తెలుసుకున్నారు. వెలుగు బ్యాంకు సిబ్బంది నుంచి సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డి పి ఎం యు బ్యాంక్ లింకేజీ యాంకర్ పర్సన్ ఎల్లయ్య, సీసీ దేవదానం, అకౌంటెంట్ లక్ష్మీదేవి, పొదుపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో భక్తుల రద్దీ



విశాలాంధ్ర – శ్రీశైలం : ప్రముఖ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో ఆదివారం సెలవరోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకుని పవిత్ర పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లనుదర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు సుమారు 40 వేలకు మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లనుదర్శించుకున్నారని అంచనా..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణంలోని పాల సాగరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వ రీతిలో జరిగింది. 1973 వ సంవత్సరంలో ఈ పాఠశాలను స్థాపించి ఇప్పటికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలను పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. 50 ఏళ్ల వటవృక్షం కింద విద్యార్థులంతా ఒకటయ్యారు. పదవ తరగతి చదువుకున్న తర్వాత స్కూలు నుండి విడిపోయి ఉన్నత చదువులు చదువుకొని కొందరు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడగా.. మరికొందరు వ్యాపారము, రాజకీయం తదితర రంగాలలో కొనసాగుతున్నారు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థి దశలో తమ మధుర స్మృతులను తలుచుకుంటూ ఒకరికొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. 50 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తమకు విద్యాబుద్ధులు నేర్పి ఇంతటి ప్రయోజకులను చేసిన గురువులందరికీ పాదాభివందనాలు చేస్తూ.. జ్ఞాపికలు, శాలువాలు, దండలతో గురువులను ఘనంగా సత్కరించుకున్నారు. బ్యాచులంతా కలసి తమ గురువులతో సహా గ్రూప్ ఫోటోలు తీయించుకొని సందడి చేశారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనము ఏర్పాటు చేసిన నిర్వాహకులకు గురువులు ఆశీస్సులను అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎస్ సి విద్యార్థి, నంద్యాల విజయ మిల్క్ డైరీ చైర్మన్ %ూఎ% జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ విజయానికి కారణమైన గురువులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు, తెలియజేశారు. వారంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకున్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ పాల సాగరం హైస్కూల్ ను మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయుడు శివారెడ్డి స్వర్ణోత్సవ సంబరాలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులను మీడియా ముఖంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘ నాయకులు జగన్మోహన్ రెడ్డి, సయ్యద్ జవరుల్లా ఖాద్రి, సయ్యద్ పసివుల్లా ఖాద్రీ, జయచంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, దస్తగిరి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, ప్యాపిలి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

7వ జిల్లా స్థాయి త్రో బాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర – నంద్యాల : నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడా ప్రాంగణం నందు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి 7వ జిల్లా స్థాయి త్రో బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ క్రీడా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా. పి. దస్తగిరి రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, రాయలసీమ పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ ప్రతినిధులు ఏపీ రెడ్డి, శంకర్,దివాకర్ నాగరాజు, రవికుమార్, మోహన్ రెడ్డి రమణారెడ్డి, నంద్యాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శివకుమార్ పాల్గొన్నారు. గురు రాఘవేంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ క్రీడా పోటీల్లో ఎంపీ పోచా జాతీయ పతాకాన్ని, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి క్రీడా పతాకాన్ని, ఇషాక్ బాష స్కూల్ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలను మా తండ్రి స్మారకార్థం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నా మని, విద్యార్థులలో క్రీడా ప్రతిభాపాటవాలను మెరుగుపరచాలని సదుద్దేశంతో మూడు రోజుల పాటు ఉచిత భోజన వసతి సౌకర్యాన్ని కల్పిస్తూ,ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రోలింగ్ కప్, మెడల్స్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు పి మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి పాల్గొని అతిధులకు జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు.

మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన చైర్మన్

విశాలాంధ్ర – నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి శేష సేనా రెడ్డి నగర్ కు చెందిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వీరాభిమాని వైసీపీ పట్టణ యూత్ వింగ్ ప్రెసిడెంట్ ఇదాయతుల్లా సోదరుడు హబీబుల్లా శనివారం రాత్రి గుండెపోటుతో చనిపోవడం జరిగింది. పట్టణంలోని సుబ్బారావు పేట నందు వైసిపి నాయకులు మాజీ కౌన్సిలర్ దేశెట్టి శ్రీనివా సులు చిన్నమ్మ పార్వతమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న నందికొట్కూరు పురపాలక సంఘం చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి వారి కుటుంబాలకు వెళ్లి వారి పార్థివదేహాలకు పూలమాలలు వేసి సానుభూతి వ్యక్తం చేశారు. ఈయనతో పాటు శ్రీ నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు చింత విజ్జి, రజిని కుమార్ రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు శాశ్వత పరిష్కారం మా బాధ్యత

విశాలాంధ్ర – చాగలమర్రి : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే మా బాధ్యత అని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు పేర్కొన్నారు. మండలం లోని చాగలమర్రి,మల్లెవేముల,చిన్నబోధనం,తిప్పనపల్లె గ్రామాలలో రూ 34 కోట్ల వివిధ అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి వీరభద్రుడు స్వగృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం ఎక్కడ జరిగిందన్న ప్రతిపక్ష నాయకులకు ఈ అభివృద్ధి కన్పించడం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తులసమ్మ,యామ నరసమ్మ,ఉపసర్పంచ్ సోహెల్,జడ్పిటీసి లక్ష్మిదేవి,జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,మహిళా సాధికారత సంస్థ రాష్ట్ర డైరెక్టర్ శ్రీవిద్య,సింగల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్,పిఆర్ డిఈ నరసింహులు,ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈఓఆర్డి సుదర్శన్ రావు,ఎంఈవో అనురాధ,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓ హెచ్ ఆర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నాలుగు గుండ్ల ఆలయ సమీపంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి వైకాపా జిల్లా ప్రచార అధ్యక్షుడు పేరం సత్యనారాయణ రెడ్డి తో కలిసి ఆయన భూమి పూజ నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమంలో సర్పంచులు లాయర్ మహేశ్వర్ రెడ్డి,శివరాముడు, ఉప సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, యువ నాయకులు పేరం నందకిషోర్ రెడ్డి,తిమ్మారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర – నంద్యాల : ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అధ్యక్షురాలు డాక్టర్ నర్మద, కార్యదర్శులు డాక్టర్ మాధవి లత, రొమ్ము క్యాన్సర్ పై అవగాహన, అల్ట్రా సౌండ్ పరీక్షలు నర్మదా హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, మన దేశంలో ప్రతి 4 నిమిషాలకు ఒక మహిళ రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతుందని, మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సర్ అనేది 30% ఉంటుందని, రొమ్ము క్యాన్సర్ వల్ల బాధపడే మహిళల్లో 50 శాతం మంది అవగాహన లేక హాస్పిటల్ కు ఆలస్యంగా వస్తున్నారని, రొమ్ము క్యాన్సర్ లక్షణాలు వివరించారు. ఈ కార్యక్రమములో ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు డా.కల్పన, సరిత, ధనలక్ష్మి, డా. శశి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 30,అక్టోబర్ 2023

ముక్త మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను ప్రారంభించిన కేశవరెడ్డి

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలోని వెంకట రమణ కాలనీలో కేశవరెడ్డి పాఠశాల దగ్గర ముక్త మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను యస్. కేశవరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యస్.కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో తమ పాఠశాలలో చదువుకున్న సుచరితా రెడ్డి నేడు దంత వైద్యురాలుగా తన ప్రతిభా పాఠవాలతో సమాజంలో రాణిస్తున్నందుకు తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ దిశలోనే నేడు కొత్తగా మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశా లను స్థాపించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇలాగే ప్రజలకు సేవ చేస్తూ మంచి గుర్తింపును సాధించి అందరి మన్ననలను గైకొనాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి, కె.వి.సుబ్బారెడ్డి కేశవరెడ్డి పరివార్ ప్రజలు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ లో చివరి కౌన్సిలింగ్ నిర్వహించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఇంజనీరింగ్ కళాశాలలో మిగిలి ఉన్న సీట్లకు మూడవ కౌన్సిలింగ్ నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ సిపిఐ ఆఫీసులో ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న నగర కార్యదర్శి జి.మునిస్వామి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తా ఉందని అందులో భాగంగానే ఈరోజు విద్యలోన అనేక మార్పులు తీసుకొచ్చి విద్యార్థులను వారి యొక్క చదువులను గాలి వదిలేసే విధంగా అడుగులు వేస్తా ఉందని చెప్పారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చెప్పినటువంటి మాటని కూడా నిలబెట్టుకోలేకపోవడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపుగా అకాడమిక్ ఇయర్ సగం కావస్తున్న ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్నటువంటి సీట్లను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి రెండవ కౌన్సిలింగ్ నిర్వహించిన కూడా దాదాపుగా 65% మాత్రమే ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు ఫిల్ అప్ అయ్యాయని మిగిలిన సీట్లను పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకి విన్నవించుకోగా ఆయన త్వరలో ఇంజనీరింగ్ కళాశాలలో మిగిలి ఉన్న సీట్లకు మూడవ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిగిలి ఉన్న సీట్లకు మూడవ కౌన్సిలింగ్ నిర్వహించి త్వరగా స్వీట్లు చేయాలని ప్రతి విద్యార్థి చదువుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగరకోశాధికారి అశోక్ నగరనాయకులు రవి,రాజశేఖర్,రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న

పుల్లాపురంలో నీటి ఎద్దడి

విశాలాంధ్ర-దేవనకొండ : 150 కుటుంబాలు 300 వందల దాకా జనాబా నీటి కోసం పొలాలలోకి పరుగులు తీయాల్సిందే. మండల పరిధిలోని తెర్నేకల్ మేజర్ పంచాయతిలో మజార గ్రామమైన పుల్లాపురం లో నీటికోసం ఆగ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య నీళ్ళ కోసం గ్రామంలో దాదాపు 10కి పైగా బోర్లు వెసిన నీళ్ళు పడలేదు.ఊరికి దాదాపు కీలోమీటరున్నర దూరంలో బోరు వేస్తే మంచీనీళ్ళు పడిన్నట్లు అవి కుడా వేసవి వస్తే సరిగా పారడం లేదని గ్రామస్తులు అంటున్నారు.ఈ ఏడాది సరైన వర్షాలు కురవకపోవడంతో వేసివికి ముందే గ్రామంలో నీటి ఎద్దడి నెలకొంది.పరిష్కరం చుపాల్సిన అదికారులు స్పందిస్తారో లేక ప్రజలకు తిప్పలు తప్పవెమే అనే పరిస్థితి నెలకొంది.

వందవాగాలిలో ఘర్షణ పలువురికి గాయాలు

విశాలాంధ్ర-హొలగుంద:హొలగుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని వందవాగాలిలో గత మూడు రోజుల క్రితం ఒకే ఇంటికి చెందిన బంధువులు ఘర్షణకు దిగడంతో పలువురికి గాయాలయ్యాయి. గ్రామంలో జరిగిన ఘర్షణ వాతావరణం దృశ్యాలు ఫోన్లో వైరల్ గా పెద్ద ఎత్తున ప్రచారం అయ్యాయి. ఘర్షణలో ఒకరికొకరు కట్టెలు బొంగులతో కొట్టుకున్నారు .మహిళలు కూడా కొప్పలను పట్టుకుని ఒకరికొకరు కొట్టుకొని దృశ్యాలు కనిపించాయి. చిన్న పెద్ద తేడా లేకుండా కట్టెలు బొంగులతో కొట్టుకోవడంతో యుద్ధ వాతావరణంల తలపించింది. ఘర్షణలో అరుపులు కేకలు వేస్తూ ఒకరికొకరు దాడి చేసుకున్నారు. అని ప్రజలు తెలిపారు. బహిరంగంగా ఒకరికొకరు కొట్టుకొని ఘర్షణకు దిగడంతో ప్రజలు భయాందోళన చెందారు. ఎస్ఐ శ్రీనివాసులను విచారించగా గొల్ల గోవిందు మరియు వారి బంధువులు మధ్య కొట్లాట జరిగిందని అన్నారు బన్నీ ఉత్సవంలో బిజీగఉన్నందున జోలికి పోలేదని కేసు నమోదు చేసుకుని పోలీసుల రుచి ఏమిటోచూపిస్తామని అన్నారు. మండలంలో ఎవరైనా సరే పరస్పర దాడులకు ది గితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

అనుమానాస్పదంగా భార్యాభర్తలు మృతి

విశాలాంధ్ర - హొలగుంద : చిన్నహ్యాట పంచాయితీకి మజరాగ్రామమైన బొమ్మ గుండనహళ్లిలో శనివారం రాత్రి ఇద్దరు భార్యాభర్తలు అనుమానాస్పదంగా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బోయ నిర్మలమ్మ బోయ చెన్నప్పల కూతురు బోయ రేణుక(20)ను గూళ్యం గ్రామానికి చెందిన బోయ రాజు(27)కు గత రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. రెండేళ్ల నుండి భార్యాభర్తలు ఎలాంటి కలహాలు లేకుండా సుఖంగా ఉన్నారని దసరా పండుగ కోసం తల్లి పుట్టినిల్లుకు వచ్చారని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. అయితే భార్యాభర్తలిద్దరూ శనివారం ఇంటి గడియలు లోపల వేసుకొని ఉరి వేసుకుని మరణించడం తో మృతురాలి రేణుక తల్లి ఉదయం 6:30 గంటలకు ఇంటి తలుపులు తట్టి బిగ్గరగా అరిసిన ఎవరూ లేవకపోవడంతో అనుమానంతో కిటికీల నుండి చూడగా ఉరి వేసుకుని మృతి చెందినట్లు గుర్తించి బోరున విలిపించారని అన్నారు. ఇంటి తలుపులు పగలగొట్టి మృతదేహాలను స్థానికులు బంధుమిత్రులు కలిసి మృతదేహాలను కిందకుదించారు. మృతురాలు రేణుక తల్లి నిర్మలమ్మ మాట్లాడుతూ కూతురు అల్లుడు ఇంట్లో ఉన్నారని వేరే ఇంటిలో వెళ్లి నిద్రించానని అయితే ఆదివారం ఉదయం వచ్చి తలుపు తట్టిన ఎవరూ లేవకపోవడంతో అనుమానంతో చూడగా ఇద్దరు ఉరి వేసుకుని మృతి చెందినట్లు బోరున వినిపించారు. మృతదేహాలను ఎస్ఐ శ్రీనివాసులు ఏఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించారు. మృతురాలితల్లి నిర్మలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. శవాలను పోస్టుమార్టం కోసం ఆలూరు ఆసుపత్రికి తరలించామని అన్నారు. భార్యాభర్తలిద్దరూ మరణించడంతో బంధువుల రోదనలు మిన్ను ముట్టాయి.

నిజం గెలవాలి... కళ్ళు తెరిపిద్దాం

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : టీడీపీ అధినేత నారా చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయకు మద్దతుగా ఆదివారం మాధవి నగర్ గౌరు స్వగృహం నందు సాయంత్రం 7:00 ల నుండి 7:05 నిముషాల వరకు నిజం గెలవాలి - కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమం లో భాగంగా కళ్ళకు గంతలు కట్టుకొని టీడీపీ శ్రేణులతో నిరసన వ్యక్తం చేసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి ,నంద్యాల పార్లమెంట్ జిల్లా మాజీ అధ్యక్షులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి మాట్లాడుతూ న్యాయం గెలవాలని కండ్లకు నల్ల బ్యాడ్జీలు నిరసన తెలిపామన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే అందరికీ తెలుసు అని వారు రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందన్నారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్,బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్,జిల్లాకార్యదర్శి కేతురు మదు, బిసన్న,ధనుంజయ,డివి చంద్ర, కాకరవాడ చిన్నవెంకటస్వామి,మొహమ్మద్‌రఫీ,రవి,శీను,బాబా, పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సిఎం రిలీఫ్ ఫండ్

విశాలాంధ్ర - వెల్దుర్తి :పార్టీలకు అతీతంగా సిఎం రిలీఫ్ ఫండ్ను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్ సిపి ఒక్కటేనని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం చెరుకులపాడు గ్రామంలో ఎమ్మెల్యే కె.శ్రీదేవి చేతుల మీదుగా సిఎంరిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. క్రిష్ణగిరి, తుగ్గలి, వెల్దుర్తి మండలాలకు చెందిన వెల్దుర్తి మండలం,కర్లకుంట గ్రామానికి చెందిన ఈడిగ నారాయణ రూ.30వేలు,గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన మంగలి జ్యోతి రూ.36వేలు,లక్ష్మినగరం గ్రామానికి చెందినకు రువ ఎల్లకృష్ణ రూ.22వేలు,సర్పాపురం గ్రామానికి చెందిన సర్పంగ్ శివకేశవరెడ్డిరూ.2,40,000లు, గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కంచె నారాయణ రూ.1లక్ష,క్రిష్ణగిరి మండలం,బొందిమడుగుల గ్రామానికి చెందిన షేక్ రతనాదాఇంతియాజ్ భాష రూ.2లక్షలు, తుగ్గలి మండలం, ఉపర్లపల్లి గ్రామానికి చెందిన అప్పువిపుల రూ.1,20,000ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు.బాదితులు సిఎం వైయస్. జగన్మోహన్రెడ్డి, ఎమ్మెల్యే కె.శ్రీదేవమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల వైకాపానాయకులు, బాదితులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర- పత్తికొండ: దేశానికి అన్న వస్త్రాలను అందించే రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య విమర్శించారు. ఆదివారం తుగ్గలి మండలం ఆర్ఎస్ పెండేకల్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పత్తికొండ నియోజకవర్గం మహాసభలు నియోజకవర్గ అధ్యక్షులు కారన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి ఇప్పటివరకు తీవ్ర వర్షా బావ పరిస్థితుల కారణంగా రైతులు సాగు చేసిన ప్రధాన పంటలన్నీ ఎండిపోయి కరువు విలయతాండవం చేస్తుంటే పాలక ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి తమది రైతుల ప్రభుత్వమని గొప్పలు చెబుతున్నారని, రైతులు తీవ్ర కరువు కోరల్లో చిక్కుకొని ఆత్మహత్యలు చేసుకుంటుంటే కళ్ళు ఉండి చూడలేని కబోజుల్లా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40,000 రూపాయలు ఇవ్వాలని, పంట పెట్టుబడికి బ్యాంకుల్లో తీసుకున్న అన్ని రకాల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి.రాజా సాహెబ్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ఈరన్న, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, క్రిష్ణగిరి మండల కార్యదర్శి ఖలీల్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, గురుదాస్, తిమ్మయ్య, వెంకటేశ్వర్లు,బొంతి రాళ్ల సర్పంచ్ రవి మోహన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరాముడు, నాగరాజు, నాయకులు ఉమాపతి, పీరా సీపీఐ నాయకులు ,రైతు సంఘం నాయకు ,కార్యకర్తలు ,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

మహాసభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య

ఉక్కు పరిశ్రమల రక్షణకై జరిగే పోరులో అధికారపార్టీ ప్రత్యక్షంగా రాకపోతే వైసీపీ బస్సుయాత్రను అడ్డుకుంటాం

రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి,యువజన,కార్మిక,రాజకీయ పార్టీల డిమాండ్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ఉద్యమంలో అధికార వైసీపీ పార్టీ ప్రత్యక్షంగా పాల్గొని,విశాఖ,కడప ఉక్కు పరిశ్రమల రక్షణకు స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని లేకపోతే వైసీపీ చేపట్టిన సామాజిక బస్సుయాత్రను ఎక్కడికక్కడ విద్యార్థి,యువజన,కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని అధికార పార్టీని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు ఎన్జీవో కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్ అధ్యక్షత ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీరాములు గౌడ్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాభీర్ బాషా,సీఐటీయూ రాముడు, ఏఐటీయూసీ వీరేష్,పీడీఎస్ యూ తాలూకా కార్యదర్శి రామకృష్ణ,డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు అజిత్,పీడీఎస్ఓ తాలూకా నాయకులు వీరప్రతాప్,ఎన్ఎస్ యుఐ కుమార్,పీఎస్ యు సురేష్ లు మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కి పిలుపునిచ్చారు.. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు..కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నిటిపై నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో పురోగతి లేదన్నారు.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.వైసీపీ నేతలు ప్రత్యక్షంగా ఉద్యమంలోకి రావాలని లేకపోతే వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక చైతన్య బస్సుయాత్ర ను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాము.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి,యువజన సంఘాల నాయకులు విజేంద్ర,ఖాదర్ బాషా,విజయ్,రవి,సమీర్, ఖాజా, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూల్ లీగల్ :విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి జన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8 న జరిగే కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షులు గోవిందరెడ్డి,సీపీఐ మండల కార్యదర్శి సుధాకర్,సీపీఎం మండల కార్యదర్శి నాగన్న, ఆర్వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, ఏఐఎస్ఎ జిల్లా సహాయ కార్యదర్శి పెద్దయ్య, పీఎస్ యూ జిల్లా అధ్యక్షులు అయ్యన్న, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాజు పిలుపునిచ్చారు. ఆదివారం ఓర్వకల్లు లోని స్థానిక పొదుపు భవన్ నందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్మండల నాయకులువినయ్,అశోక్,రాహుల్,అభి,శ్యామ్,గోవర్ధన్,జయకృష్ణ పాల్గొన్నారు.

కోడుమూరు : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని,కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8వ తేదీన జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రంగస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సిద్దు,మహమ్మద్ అజాం,ముఫీద్ అజాం,దినేష్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పత్తికొండ: కార్మిక ఉద్యమాల సారధి ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో చిరు వ్యాపారస్తుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐటీయూసీ ఆవిర్భావం నుండి నేటి వరకు అనేక ఉద్యమాలను చేపట్టడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దార దత్తం చేసేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఈనెల 31న నిర్వహించబోయే ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఈరన్న, భాస్కర్, నాయకులు రామకృష్ణ, ఓబులేసు, భాష, వెంకటరాముడు, చంద్ర, మహిళా నాయకురాళ్లు లక్ష్మి , లింగమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరపాలని, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి ఎం చిన్న రాముడు సిపిఐ కోడుమూరు మండల కార్యదర్శి బి.రాజులు తెలిపారు. ఆదివారం గూడూరు పట్టణంలో ఏఐటీయూసీ నాయ కులు బీడీల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో,చిన్న రాముడు రాజులు మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మిక సంఘం కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం,నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు,పోరాటాలు కొనసాగిం చేందుకే ఆవిర్భవించిందని వారు తెలిపారు.ఏఐటీయూసీ,హమాలి వర్కర్స్ యూనియన్ కార్మికులు,మద్దిలేటి,మురళి,దాసు,ఆటోవర్కర్స్ యూనియన్ కార్మికు లు ఆటోబాషా,ఆటో మద్దిలేటి, శివ పాల్గొన్నారు.

వెల్దుర్తి : అక్టోబర్ 31వ తేది నిర్వహించే ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదంచేయాలని ఏఐటియుని సీనియర్ నాయకులు హరిప్రసాద్, మండల అధ్యక్షుడు బి.మాధవ స్వామిలు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఏఐటియుని కార్యాలయంలోఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవాన్ని కార్మికులు అధికంగా పాల్గొని జయప్రదంచేయాలన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కర్నూలు జిల్లాఅధ్యక్షుడు జి.నాగముద్దయ్య, మండల అధ్యక్షుడు రామాంజినేయులు, మండల కార్యదర్శి జి. చిన్నమాదులు, ఆటోవర్కర్ యూనియన్ మండల నాయకుడు యేసయ్య, మినీఆటోపర్కర్ నాయకులు కృష్ణ, చిన్న వ్యాపారస్తుల మండల కార్యదర్శిసి.అనీ ల్ కుమార్, పాల్గొన్నారు.

పొలం రిజిస్టర్ పత్రాలు పోయినవి

నల్లబోతుల చాకలన్న s/o లింగన్న,గూడూరు (గ్రామం, మండలం,పోస్ట్),సి.బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామ పరిధి లోని సర్వే నెంబర్ 642లోగల 3.14 1/2 ఎకరాల పొలం కు సంబంధించిన నా అవ్వ గారైన కీ.శే. హనుమక్క w/o పుట్ట పాశం గిడ్డయ్య డాక్యుమెంట్ నెంబర్.584/1966కు సంబంధించిన రిజిస్టర్ పత్రాలు నేను కర్నూలు నుండి గూడూరుకు పని నిమిత్తం వెళ్లి వస్తుండగా దారి మధ్యలో బ్యాగులో నుంచి పొలం పత్రాలు పడిపోయాయి.ఎవరికైనా రిజిస్టర్ పత్రాలు దొరికి ఉంటే నాకు సమాచారం ఇవ్వగలరు. నా అడ్రస్ గూడూరు, సింగన గేరి కాలనీ, సెల్ నెంబర్ .9014797044.

ఎమ్మెల్యే సహకారంతో స్మశాన వాటికలో నూతన బోరు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముస్లింలు పెద్దలు తమ స్మశాన వాటికకు నూతన బోరు కావాలని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దృష్టికి తెచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి సహకారంతో ముస్లింల కోరిక మేరకు వైస్ ఎంపీపీ ముత్తమ్మ, మాజీ ఎంపీటీసీ యల్లప్ప ఆధ్వర్యంలో స్మశాన వాటికలో నూతన బోరు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. అడిగిన వెంటనే స్మశాన వాటికలో నీటి సమస్య పరిష్కారించినందుకు ముస్లిం సోదరులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మాదిరి రాముడు, విద్యాకమిటి చైర్మన్ బొడ్డన్న, బ్రహ్మయ్య, మల్లయ్య, వీరేష్, గంగాధర్, రమేష్, నరసింహ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

NOTIFICATION

F.no.05/KNL/M/2021. Date.26.10.2023

The waqf institution namely Ashurkhan known as Bada Ashurkhan A situated at Pedda Nelatur Village, Gonegandla Mandal of Kurnool District is having attached properties in TD. No.4665 covered in sy.No.90 to an extent of ac.41.55 cts, sy.No.111 to an extent of Ac.2.92 sy.No.167 to an extent of ac.11.26 cts, sy.no.168 to an extent of ac.3.58 situated at pedda nelatur village total to an extent of ac.69.58 cts are notified waqfs and got published in A.P. gazette No.43-a, part-II, dated : 24-10-1963 at seriel No.3421 in page no 72 to 73 under the towliath of (1) rasool be, (2) museeb saheb, (3) abdul nabi saheb, (4) mahaboob saheb, (5) chinna minnula saheb and (6) khajabee. the rule of succession to the offiice of the mutawalli specified as hereditary by custom.

a representation has been received from sri mulla khaza saheb, s/o.mulla Mhabu r/o.3-82, pedda nelatur village, gonegandla mandal of kurnool District, with a requist to appoint him as mutawalli to the subject institution i.e. ashurkhana know as bada ashurkhana and the i.a.waqfs, kurnool district also recommanded to conceder the candidature of sri mulla khaza hussain as mutawalli to the subject institution.

there fore any person having claims -objections if any, may file before this office along with documentary evidence in respect of appointment of sri mulla khaza saheb, s/o mulla mhabu saheb R/o.3-82, pedda nelatur village, gonegandla mandal of kurnool district as mutawalli to the above said waqf institution U/sec.63 of waqf act, 1995 in respect of mahaboob saheb share only within a period of (15) days from the date of publication of this notification, otherwise the matter willbe decided on merits on the basis of the documents available on record..

Mulla Khaza Saheb, s/o.Mulla Mhabu saheb